## వీరి జీవితం స్ఫూర్తిదాయకం...

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి ఉరికొరియలకు వేలాడిన మహనీయులు భగత్‌సింగ్, సుఖదేవ్ సింగ్ థాపర్, రాజ్ గురుల జీవితం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని, అతి చిన్న వయసులో దేశంకోసం ప్రాణాలర్పించిన మహనీయులని వక్తలు కొనియాడారు. తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయనగరం మండలం, గుండాలపేట గ్రామంలో షహీద్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమరజీవులు సర్దార్ భగత్ సింగ్, సుఖదేవ్ సింగ్ తాపర్,రాజ్‌గురులకు పూలతో నివాళులర్పించారు.కార్యక్రమంలో ఫౌండే షన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డేపల్లి రామ కృష్ణారావు, సచివాలయ సర్వేయర్ భరత్, అంగన్వాడి ఉపాధ్యాయిని పిసిని సరస్వతి, కంది రమాదేవీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 25న ఐఏఎల్ మహాసభలు జయప్రదం చేయండి : కండాపు

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం ఆర్టీసీ కాంప్లెక్స్ దరి ఎన్జీ హోమ్ లో ఈనెల 25న విజయనగరం జిల్లా భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) జిల్లా మహా జబసభలు జరుగునున్నాయని ఈ మహాసభలకు ముఖ్యఅతిథులుగా భారత న్యాయవాదుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, మరియు ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ సురేష్ కుమార్, ప్రిసైడింగ్ అధికారి, భూ సేకరణ, భూ రీహేబిటేషన్ మరియు ల్యాండ్ గ్రాబింగ్ ట్రిబ్యునల్ విశాఖపట్నం అధికారి వుంగట్ల సత్య రావు,లు హాజరుకానున్నారని తెలిపారు. ఈ మహాసభల విజయవంతానికి విజయనగరం జిల్లాలో గల న్యాయవాదులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని భారత న్యాయవాదుల సంఘం జిల్లా నాయకులు కండాపు ప్రసాదరావు తెలిపారు.

## పేదలకు బట్టలు పంపిణీ...

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఉగాది పండగ సందర్భంగా వాడుకలో ఉన్న చీరలు, ఫేంట్లు, షర్టులను, పిల్లలబట్టలను మహిళా సమాఖ్య ప్రతినిధులు బుధవారం సాయంత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ మహిళా సమాఖ్య విజయనగరం జిల్లా సమితి గౌరవాధ్యక్షురాలు మద్ది మాణిక్యం, సభ్యులు మాట్లాడుతూ ఎవరి కుటుంబాలలోనైనా మహిళలు, పురుషులు, చిన్న పిల్లలు వాడిన బట్టలు ఉంటే పేదలకు అందించ వలసిందిగా కోరారు. తమ ఫోన్ చేసిన ఎడల ఏపీ మహిళా సమాఖ్య ప్రతినిధులు సభ్యులు వచ్చి తీసుకొని మీ తరపున నిరుపేదలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా నేత షేక్ చాంద్ బీబీ మాట్లాడుతూ ప్రజలు అందజేస్తున్న చీరలను, పంట్లను నిరుపేదలైన విభిన్న ప్రతిభావంతులకు అందజేశామన్నారు. కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు మద్ది మాణిక్యం, జిల్లా ఉపాధ్యక్షురాలు చాంద్ బీబీ, పట్టణ అధ్యక్షురాలు ఆదిమూలం పార్వతి, పి.సత్య, ఎస్.కె. మదీనా, ఎస్.కె. అమీనా బిబి, పి.శాంతి, ఎ.ఉమా పాల్గొన్నారు.

## కేజీబీవీల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

### కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో 6, 11వ తరగతుల్లో ప్రవేశం కోసం, 7, 8, 9 తరగతుల్లో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 26 కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గానూ ఆన్లైన్లో దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27 నుంచి ఏప్రిల్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నామని తెలిపారు. అనాథలు, డ్రాపౌట్స్ ( బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బీసీ, మై నారిటీ, బి.పి.ఎల్ బాలికలు మాత్రమే దర ఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణ "స్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ దరఖాస్తును హెచ్ టీటీపీఎస్://ఏపీకేజీబీవీ. ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఐఎన్ సైట్ ద్వారా పొందవచ్చు నన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని తెలిపారు. ఫలితాలను సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చని, ఈ ప్రవేశాలకు సంబంధించిన సందేహాలు ఉంటే ఏమైనా ఉంటే, 9000204925 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## ఏఐవైఎఫ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో భగత్‌సింగ్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : గురువారం ఏఐవైఎఫ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్ లకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకులు బూర వాసు మాట్లాడుతూ చాలా ప్రముఖతమైన రోజు మన దేశం కోసం అతి చిన్న వయసులోనే భరతమాత ముద్దు బిడ్డలు భగత్ సింగ్ రాజుగురు సుఖదేవు లు వారి ఆశయాలకు ఏఐవైఎఫ్ గా కృషి చేస్తామన్నారు ఇది దొంగల రాజ్యమా దోపిడీ రాజ్యమా నాడు బ్రిటిష్ వాళ్ళు మనల్ని బానిసలుగా చేసి మన మాంసపు ముక్కాలను పని రూపంలో దోచుకునే వారని అదే విధం గా, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుం దన్నారు . పాదయాత్ర న వుంయంలో అనేక హామీలు ఇచ్చారని, అందులో భాగంగా యువత కి , ఉద్యోగాలు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ హామీ నెరవేర్చ లేదన్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా వున్న పరిశ్రమల్ని మూసివేశారు అందువల్ల యువత తప్పు దారులు పడుతుంది ఇప్పటికైనా మూసి వేసిన పరిశ్రమలు తెరిపించి యువత, యువతకు ఉద్యోగాలు కల్పించాలని లేనియెడల రానున్న కాలంలో ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా ప్రధానకార్యదర్శి బుగత పావని, జిల్లా అధ్యక్షులు బాయి రావణమ్మ ఏఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు అలవెన్స్ ఇవ్వాలి

### ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నేత దేగల

విశాలాంధ్ర-జామి : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు అన్ని రకాల అలవెన్సులు ఇవ్వాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఎస్.కోట డివిజన్ నాయకుడు దేగల అప్పల రాజు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పలు చెరువులలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. గతంలో కూలీలకు మజ్జిగకు, మంచినీళ్లకు అలవెన్స్ ఇచ్చే వాళ్లని ,అలాగే వేసవి అలవెన్స్ ఇచ్చేవారని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కూలీలకు తగిన గిట్టుబాటు ధర ఇవ్వాలని, ఒక్క పూటే పని కల్పించాలని, ఈ విషయంపై ప్రభుత్వం తగిన ఆలోచన చేయాలని అప్పలరాజు డిమాండ్ చేశారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఈడి గా సుధారాణి

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎం.సుధారాణి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇంచార్జీ ఇడిగా విధులు నిర్వహించిన పద్మావతి నుంచి,సుధారాణి గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఆమె శ్రీకాకుళం జిల్లాలో పలు మండలాల్లో తాసిల్దార్ గా విధులు నిర్వహించారు. తాజాగా నందిగామ మండల తాశిల్దార్ గా ఉంటూ, డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొంది, జిల్లాకు ఇడి గా బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఇడికి కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ఏప్రిల్ 5న చలో ఢిల్లీ ను జయప్రదం చేయాలి

### గోడపత్రికను మెంటాడలో ఆవిష్కరణ

విశాలాంధ్ర -మెంటాడ: వచ్చేనెల 5వ తేదిన చలో ఢిల్లీ కార్య క్రమం ను జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు బుద్ధరాజు రాంబాబు గోడపత్రికను గురువారం మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన చట్టాలను అమలు చేయాలని, ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నిధులు కేటాయిం చాలని, గ్రీన్ ఫీల్డ్ రహదారి భూసేకరణ విషయంలో రైతులకు నాలుగు రెట్లు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే రైతులకు పూర్తి బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని,కౌలు రైతులకు అన్నివిధాలా పథకాలు వర్తింపు చేయాలని, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటు కరణ ను నిలుపుదల చేయాలని,60సంవత్సరాలు దాటిన రైతులకు 5వేలరూపాయలు ఫించన్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఏప్రిల్ 5న చలో ఢిల్లీ ప్రొగ్రాం ను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాకోటి రాములు,మండల గిరిజన సంఘం మండల కార్యదర్శి తావవా రావల్లి సోములు తదితరులు పాల్గొన్నారు.


మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (ఎక్సైజ్ కోర్టు) వారి కోర్టులో
O.S 414/2020
శ్రీ వందిరి లక్ష్మణ ....వాది
శ్రీ చుక్క సూర్యారావు వగైరాలు...ప్రతివాదులు
To:
02. శ్రీమతి గొండి లావణ్య w/o రవికుమార్ డోర్ నెం. 8-31-563, సాయినగర్, తోటపాలెం, విజయనగరం టౌన్, మరియు జిల్లా.
03. m/s బి.ఆర్.కన్‌స్ట్రక్షన్స్, రిప్రజెంటెడ్ బై బెహరా రమేష్ పాత్రో, s/o లేటు ఆదిలక్ష్మి నారాయణ పాత్రో, ఫ్లాట్ నెంబరు 105, మహాలక్ష్మి టవర్స్, 100 ఫీట్ రింగ్ రోడ్డు, సాయిబాబా టెంపుల్ పక్కన విజయనగరం.
05. కత్రి రాధాకృష్ణ s/o రామచంద్రరావు, డోర్ నెంబరు 15-89A, చింతావీధి, యస్.కోట గ్రామం మరియు మండలం, విజయనగరం జిల్లా.
పై నెంబరు దావాలో మీపై ఇతర ప్రతివాదులు పైనిన్ని ఇతర ప్రతివాదలపైని సదరు దావా షెడ్యూలు దాఖలా ఆస్తికి హక్కు కోరుతూ డిక్లరేషన్, స్వాధీనం మరియు శాశ్వత ఇంజక్షన్ మరియు నష్టపరిహారం కోరుతూ వాదిగారు సదరు దావా దాఖలు చేసియున్నారు. కావున సదరు దావాలో మీకు అక్షేపణలు యున్నయెడల మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని తే.10-5-2023ది.ని పగలు 10. 30 లకు పై కోర్టు వారి ఎదుట హాజరై సంజా యిషీ చెప్పు రిటన్ స్టేట్‌మెంట్ దాఖలు చేసుకొని అందుకు సంబంధించిన సమస్త దస్తావేజులు దాఖలు చేసుకోవలెను. లేనియెడల సదరు దా వాను మీ పరోక్షమందు విచారించి తీర్మానం చేయ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
కాగా కోర్టువారి ఉత్తర్వుల మేరకు ప్రకటించడమైనది.
శ్రీ పోతుల రాంబాబు,
వాది త. న్యాయవాది, విజయనగరం-535002,
సెల్: 9996458999


## వైభవంగా మజ్జి సిరి సహస్ర, బడ్డుకొండ ప్రదీప్ ల వివాహం

విశాలాంధ్ర-విజయనగరం/డెంకాడ: విజయనగరం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సీ.పీ.జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), సతీమణి మజ్జి పుష్పాంజలిల కుమార్తె మజ్జి సిరి సహస్రకు , నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డు కొండ అప్పలనాయుడు, పద్మావతి దంపతుల కనిష్ఠ పుత్రుడు బడ్డుకొండ ప్రదీప్ ల వివాహం గురువారం వైభవంగా జరిగింది. గురువారం ఉదయం గం. 9.56 నిముషాలకు మేళతాళాలతో, మంగళ వాయద్యాల నడుమ రామ తీర్థం, విజయనగరం పైడితల్లి అమ్మవారి దేవస్థానం వేద పండితుల మంత్రోచ్చారణతో బంధు మిత్రులతో కలసి వివాహం అంగంగ వైభవంగా జరిగింది.ఈ వేడుకలో రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి, టి.టి.డి.ఛైర్మెన్ వై.వి.సుబ్బా రెడ్డి, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్, ఎం ఎల్ సీ ఇందుకూరి రఘు రాజు, తెలుగు దేశం పార్టీ నుండి చింతకాయల అయ్యన్న పాత్రుడు , పతివాడ నారాయణ స్వామి నాయుడు , ఐ.వి. పి.రాజు, బీసెట్టి బాబ్జీ , వివిధ జిల్లాలకు చెందిన రాజకీయ నాయకులు, ఎం.ఎల్.సి.లు, జెడ్పీ చైర్మన్స్, వైస్ చైర్మన్స్, మాజీ జడ్పీచైర్మన్లు, వైస్ చైర్మన్స్, మాజీ ఎమ్మెల్యేలు, పలు ఫార్మా కంపె నీల ప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, మేయర్లు, డిప్యూటీ మేయర్స్, వివిధ కార్పొరేషన్ చైర్మన్స్, వైస్ చైర్మన్స్, డైరెక్టర్స్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, జెడ్పీటీసీలు, ఎంపిపిలు, ఏఎంసిచైర్ మెన్స్, వైస్.ఎం.పి.లు, డి.సి.సీ.బి.చైర్మెన్, వైస్ చైర్మెన్, డి.సీ.ఎం.ఎస్. చైర్మన్, వైస్ చైర్మన్, మునిసిపల్ చైర్మన్స్, చైర్ పర్సన్స్, వైస్ చైర్మన్స్, పోలీస్ శాఖ అధికారులు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సి.ఎండి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఉపాధ్యా య సంఘాల నాయకులు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## తాగునీటి సమస్యలపై మానిటరింగ్ సెల్

### 9100120711 ద్వారా ఫిర్యాదుల స్వీకరణ

విశాలాంధ్ర -విజయనగరం: వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని, జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం తమ కార్యాలయంలో మానటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు, జిల్లా గ్రామీణ నీటిసరఫరా పర్యవేక్షక ఇంజనీర్ బి.ఉమాశంకర్ తెలిపారు. ఈ నెల 4వ తేదీ నుంచి ఈ సెల్ అందుబాటులోకి వచ్చిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలు నుంచి రాత్రి 8 గంటలు మధ్య, 9100120711 నెంబరుకు ఫోన్ చేసి, త్రాగునీటి సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు.

## ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికై జర్నలిస్టులు నిరసన

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: ఐజేయు పిలుపుమేరకు సేవ్ జర్నలిజం డే సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో గురువారం గాంధీ విగ్రహం వద్ద, జర్నలిస్టులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ సూర్యకుమారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పిఎస్ఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. జర్నలిస్టుల ప్రయోజనం కోసం అటాక్స్ కమిటీ తక్షణమే పునరుద్ధరించాలని అన్నారు. అక్రిడేషన్ల మంజూరు, జర్నలిస్టుల ఇళ్లస్థలాల విషయం, జర్నలిస్టుల ప్రయాణ పాసుల జారీ కి సంబంధించి జర్నలిస్టులు చేస్తున్న డిమాండ్లు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ ప్రతినిధులు విమహాపాత్రో, పంచాది అప్పారావు, జి వి ప్రసాద్, వైయన్ పంతులు, నాగరాజు, శ్రీనివాస్ శర్మ, త్రినాథ్, ఎంఎస్ఎన్ రాజు, సభ్యులు ప్రతాప్ కుమార్, దేవిడ్, కిషోర్, భరత్ తదితరులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల ప్రతినిధులు పాల్గొన్నారు.


Roc.No.194/2019/E1, Dt. 23-03-2023

**BOBBILI MUNICIPALITY**
**E-PROCUREMENT TENDER NOTICE**

| S.No. | NIT .No. | No. of works | Total Estimate Amount |
|---|---|---|---|
| 1. | 383/2022-23/ E1/9, DT. 12.01.2023 | 1 | Rs.. 2.00 Lakhs |

Bid Document Downloading Start Date : 24.03.2023 at 11.00 AM
Bid Document Downloading End Date : 28.03.2023 at 11.00 AM
Last Date & Time for receipt of Bids : 28.03.2023 at 03.00 PM
Technical Bid opening Date : 28.03.2023 at 04.00 PM

Note: Other details please read e.procurement market plan
https://tender.apeprocurement.gov.in

**Commissioner,**
Bobbili Municipality.




## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికలో పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం మూడు గంటల వరకు ఓటు వేసే అవకాశం ఉన్నప్పటికీ ఎమ్మెల్యేలంతా ముందుగానే వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి హడావుడి లేకుండా ప్రశాంతంగా సాగిపోయింది ప్రక్రియ.175 మంది ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. వివిధ కారణాలతో పలు రోజులుగా సభకు దూరంగా ఉంటున్న వాళ్లు కూడా నేడు అసెంబ్లీకి వచ్చి తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేశారు. అలాంటి వారిలో ఒకరు గంటా శ్రీనివాసరావు అయితే రెండో వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు.

## పది పరీక్షలకు సిద్ధంకావాలి : డీఈవో

విశాలాంధ్ర -కొమరాడ: విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు సిద్ధం కావాలి డీఈవో వచ్చేనెలలో జరగబోయే పదో తరగతి పరీక్షలకు విద్యార్థులందరూ పరీక్షలు దృష్టిలో పెట్టుకొని బాగా చదువుకోవాలని డీఈవో ఎన్ డి వి రమణ అన్నారు గురువారం కొమరాడ గ్రామంలో ఉన్న జడ్పీ హైస్కూల్ పరిశీలించారు ముందుగా విద్యార్థులతో మాట్లాడుతూ మరికొన్ని కొద్దిరోజులే పరీక్షలు ఉన్నాయని విద్యార్థులకు పలు సూచనలు చేశారు అలాగే ఉపాధ్యాయుల పనితీరుపై ఆరాతీశారు. కోటిపాము జడ్పీఎస్ హైస్కూలు పిల్లలకి పెడుతున్న భోజనం పరిశీలించారు పరిశీలించిన తర్వాత డీఈవో ఆగ్రహం వ్యక్తంచేశారు పిల్లలకి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని విద్యార్థులకు పెడుతున్న భోజనం విషయంలో రాజీ పడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కొమరాడ కోటిపాము ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్వహణ నిధులు విడుదలచేయాలి : కలెక్టర్ నిషాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం : పాఠశాల నిర్వహణ నిధులు విడుదల చేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డిని కోరారు. గురువారం జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని పాఠశాలలకు పాఠశాలనిర్వహణ నిధులు విడుదల చేయాల్సిఉందని, వాటిని విడుదలచేయాలని కోరగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందిస్తూ విడుదలచేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ రక్తహీనతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మెరుగుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాలకు మౌళిక సదుపాయాల కల్పన చేయాలని ఆయన సూచించారు. పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. స్పందన సంతృప్తిమేరకు ఉండాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి.మంజుల వీణ, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి. ఆర్.కృష్ణాజి, జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎస్.డి.వి. రమణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి విజయ గౌరి, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీరరాజు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ దేశభక్తికి, స్వేచ్ఛకు, త్యాగనిరతికి ప్రతీక ! : సీపీఐ

విశాలాంధ్ర-కురుపాం: భరత మాత దాస్య శృంఖలాలు తెంచేందుకు చిరునవ్వుతో ఇరవైమూడేళ్లకే ఉరి కంబ మెక్కిన వీర కిషోరాలు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవని, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న అన్నారు. భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్బంగా గురువారం కురుపాం ప్రభుత్వ ఆస్పత్రికి ఎదురుగా కామ్రేడ్ దాలి నాయుడు ఇంటి వద్ద జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభకు ముందుగా భగత్‌సింగ్ విగ్రహనికి చిత్రపటానికి నాయకులు పూల మాల వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ అతని సహచరులు భారత దేశ దాస్య శృంఖలాలు తెంచేందుకు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలను, మైనారిటీలను నిరక్షరాస్యులను చేసి దేశాన్నీ అజ్ఞాన అంధకారంలోకి నెట్టేసిన పెత్తందారీతనం పోవాలన్నా స్వాతంత్రం సాధనతో పాటు విప్లవం వర్ధిల్లాలని నినదించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని, నేటి యువతరానికి ఆదర్శమని అన్నారు. నేడు అదానీ అంబానీ వంటి దోపిడీ శక్తులు బ్రిటిష్ వాడి దోపిడీని మించిపోగా ఆ దోపిడిగాల్లకు మతోన్మాదం తోడై దేశం అధమ స్థానికి చేరు తుందని, ప్రపంచ నిరుద్యోగ సూచీలు మనదే ఉన్నత స్థానం, ఆకలి సూచీలో మొదటి స్థానం, నిరక్షరాస్యత సూచీలో అగ్రస్థానం, రోగుల సూచీలో ఒకటో స్థానం, ఒకటేమిటి మానవాభివృద్ధి సూచికల న్నింటిలో భారత దేశామే అధమ స్థానంలో ఉందని ఎందుకింత హీన స్థితిలో ఉందో భగత్ సింగ్ భావనలతో నేటి యువతరం ఆలోచించాలని కోరారు. అనంతరం కార్పొరేట్ మతోన్మాద నిరంకుశ కొరల్లో నలిగిపోతున్న భారతదేశాన్ని విముక్తి చేయడానికి, సకల ప్రజానీకాన్ని సమీకరించి పోరాటాలు నిర్వహించడం ద్వారా మరో నూతన సమాజ నిర్మాణానికై కదిలి పనిచేస్తామని, సమసమాజ నిర్మాణానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. దేశం కోసం, ప్రజల కోసం సొంత ప్రయోజనాలు పక్కనపెట్టి నిస్వార్ధంగా నిజాయితీగా ప్రజల కోసం కృషి చేస్తామని హామీ ఇస్తున్నామని ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పువ్వుల ప్రసాద్, నీలమ్మ, పీ. సింహాచలం, దాలినాయుడు, సహాదవ్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ కు నివాళి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: భగత్‌సింగ్ 92వ వర్ధంతి కార్యక్రమం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో సిపిఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో భాగంగా లిబరేషన్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సంగం భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ వారితో పోరాడి అమరులైన ప్రముఖ స్వాతంత్ర యోధులను స్మరించు కోవడం మన అదృష్టం అన్నారు. వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకొని దేశహితానికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో నాయ కులు అజ్జవరపు. దామోదర్, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## బుడ్డిపేటలో భగత్‌సింగ్ వర్ధంతి

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని బుడ్డిపేట గ్రామంలో భగత్ సింగ్ 92వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పోరేట్ మతన్మాద నిరంకుశకోరల్లో నలిగిపోతున్న భారతదేశాన్ని విముక్తి చేయడానికి సకల ప్రజానీకాన్ని సమీకరించి పోరాటాలు నిర్వహించటం ద్వారా మరో నూతన సమాజ నిర్మాణానికి కలసిపనిచేస్తామని, కార్మికవర్గ నాయ కత్వంలో సమసమాజ నిర్మాణానికి పూనుకుంటామని, ప్రతిజ్ఞ చేస్తున్నా మన్న మహోన్నత వ్యక్తి భగత్‌సింగ్ అని కొనియాడారు. దేశంకోసం, ప్రజలకై సొంత ప్రయోజనాలను పక్కనపెట్టి నిస్వార్ధంగా నిజాయితీగా కష్టపడిన వ్యక్తిగా భగత్‌సింగ్ ప్రాణాన్ని విడిచారు. సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ, ప్రజాసంఘాల నాయకులు రెడ్డి లక్షునాయుడు,పి చిన్నారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో 'సేవ్ జర్నలిజం'

### కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నిరసన

### సమస్యల పరిష్కారానికి జేసీకి వినతిపత్రం

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్: తమ సమస్యలు పరిష్కారంతో పాటు పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా జర్నలిస్టు లు నినదించారు. ఇండియన్ జర్నలిస్టు యూనియన్(ఐజేయూ) పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యం లో సేవ్ జర్నలిజం కార్యక్రమాన్ని పట్టణంలో గురువారం నిర్వ హించారు. ముందుగా కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆనంద్ కు వినతి పత్రం అందజేశారు. జర్నలిజాన్ని కాపాడాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, గుర్తింపు కలిగిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధులను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. హెల్త్ ఇన్స్యూరెన్స్ రెన్యువల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆనంద్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ గంగి శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజే పార్వతీపురం మన్యం జిల్లా కన్వీనర్ ఏ కిషోర్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గృహిణి ఆత్మహత్యాయత్నం....!

విశాలాంధ్ర-బెలగాం: భర్త కోపగించడంతో గృహిణి ఆత్మహత్యాయత్నానికి పాల్ప డిన ఘటన గురువారం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసుల వివరాలివి. గరుగుబిల్లి మండల కేంద్రానికి చెందిన మల్లేడ నాగమణి గరుగుబిల్లి పెట్రోల్ బంకులో పనిచేస్తుంది. భర్త రాంబాబు మార్బుల్ సిమెంటు పనిచేస్తూ ఉంటాడు. పెళ్లయి చాలా కాలమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. ఐదేళ్లుగా భర్త సరిగ్గా చూడకపోవడం, పట్టించుకోకపోవడంతో అప్పటినుంచి భర్త నుండి వేరేగా కన్నవారింట్లో ఉంటోంది. తన కుమార్తె పుష్పవతి అయింది. ఈవిషయం ఫోన్లో భర్తకు చెప్పి ఫంక్షన్ చేయాలని చెప్పగా దానికి రాంబాబు కోపగించుకొని ఏ ఫంక్షన్ వద్దు నువ్వు ఎలా చేస్తావో చూస్తానని కేకలు వేసి చెప్పడంతో మన స్తాపం చెంది ఇంట్లో ఉన్న చీమలమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు 108 వాహనం ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎమ్మెల్సీ అనూరాధ విజయం పై తెలుగు తమ్ముళ్ల సంబరాలు...



విశాలాంధ్ర -కురుపాం: స్థానిక సంస్థలు ఎమ్మెల్సీగా పంచమర్తి అనూరాధ విజయం వార్తలు రావటం తో ఇప్పటివరకు గ్రూపులుగా ఉన్న తెలుగు తమ్ముళ్లు గురువారం అనూహ్యంగా కలిసి ఎమ్మెల్సీ అనూరాధ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. శాసనసభ ఎన్నికలల్లోకూడా టీడీపీ విజయం తథ్యం అని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కెవికొండయ్య, మాజీ ఎంపీపీ రమణమూర్తి , రామకృష్ణ, గోవిందా తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

### - పంట నష్టం గ్రామాల్లో సర్వే నిర్వహించి పంట పూర్తి మొత్తానికి పరిహారం అందివ్వాలి

### - వ్యవసాయ శాఖ ఏడిని కోరిన జనసేన నాయకులు



విశాలాంధ్ర-బెలగాం : ఇటీవల కురిసిన అకాల వర్షానికి పార్వతీపురం మన్యం జిల్లాలో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. గురువారం ఆ పార్టీ జిల్లా నాయకులు గొర్లి చంటి, వంగల దాలినాయుడు తదితరులు జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఆర్. శ్రీనివాసరావును కలిసి జిల్లాలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలు, నష్టపోయిన రైతుల విషయమై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షం కురియడం వలన, వీచిన గాలులకు మొక్కజొన్న అరటి, బొప్పాయిలతో పాటు ఆకుకూరలు, కాయగూరలు తదితర పంటలకు అపార నష్టం వాటిలిందన్నారు. కాబట్టి ఆయా గ్రామాల్లో నష్టపోయిన పంటలు విషయమై సర్వే నిర్వహించి రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో నిర్వహించిన పంట నష్టం సర్వే జాబితాలను ఆర్బికేల్లో, గ్రామ, వార్డు సచివాలయాల్లో డిస్ ప్లే చేయాలని, రైతులకు నష్టం లేకుండా పరిహారం అందజేయాలన్నారు. ఈ సందర్భంగా ఎడి కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఎడి మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల్లో వ్యవసాయాధికారులు సర్వే నిర్వహిస్తున్నారని, ఈ నెలాఖరు వరకు గడువందన్నారు. జాబితాలను ఆర్బికేల్లో ఉంచడం జరుగుతుందని, పంట నష్టం వాటిల్లిన వాళ్లు తమ వివరాలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

## విజయభేరి మోగించిన టీడీపీ

విశాలాంధ్ర-పాలకొండ: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ తరపున బరిలోకి దిగిన పంచుమర్తి అనురాధ గెలుపొందడం పట్ల "పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ హర్షం వ్యక్తం చేశారు. బీసీలు అంటే తెలుగుదేశం అని,బీసీ ప్రజలకు, నాయకులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఈ గెలుపు లో చంద్రబాబు నాయుడు స్ట్రాటజీ నిదర్శనమని, ఇది తెలుగుదేశం పార్టీ కి రానున్న ఎన్నికల్లో గెలుపునకు శుభసూచకం అన్నారు. ఈ కార్యక్రమం లోరాష్ట్ర కార్యదర్శి-కర్నేన.అప్పలనాయుడు,పాలకొండ టౌన్ అండ్ మండల అధ్యక్షులు గంటా. సంతోష్ కుమార్, గండి. రామినాయుడు, కోట. సంగం నాయుడు, బెజ్జిపురపు.గోవిందరావు, గార. ప్రవీణ్, వాకముడి. వెంకటేష్, వివిధ హెూదాలో వున్న నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంటేడ గౌరీ నాయుడుకు పతంజలి పురస్కారం

### పతంజలి సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు భీశెట్టి

**విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్:** ప్రముఖ రచయిత, సీనియర్ పాత్రికేయుడు, అనేక పత్రికలకి సంపాదకులు గా పనిచేసిన స్వర్గీయ కె.ఎన్.వై. పతంజలి పురస్కారాన్ని ఈనెల 29న గురజాడ పబ్లిక్ స్కూల్లో ప్రఖ్యాత రచయిత ఉత్తరాంధ్ర యాస బాసలతో అనేక కథలు,యువకులకు మార్గసందేశం అందించే లిపాడుదమా స్వేచ్ఛా గీతంలి లాంటి గొప్ప జాతీయ గీతం రాసిన గంటేడ గౌరునాయుడి కి అందజేస్తున్నట్లు పతంజలి సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి తెలిపారు.గురువారం గురజాడ అప్పారావు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేదిక ప్రతినిధుల కమిటీ గౌరునాయుడి పేరుని సూచించిందని అన్నారు. స్నేహ కళా సాహితీ ని స్థాపించి ఉత్తరాంధ్ర నుండి ఎందరో కవుల్ని కథకుల్ని తయారు చేసిన ఘనత గౌరునాయుడి మాస్టారికే దక్కుతుందని భీశెట్టి అన్నారు. వేదిక కార్యదర్శి ఎన్.కె.బాబు మాట్లాడుతూ పతంజలి పేరుతో ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ప్రముఖ రచయితలు మోహన్, మహర్షి, దేవిప్రియ,సతీష్ చంద్ర, చింతికింది, అట్టాడ అప్పలనాయుడు, పప్పు అరుణ లకు అందచేసామని,2023 లో గంటేడ గౌరునాయుడి కి ఇవ్వడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ 29 న ఉదయం 10 గంటలకి జరిగే రాష్ట్ర స్థాయి పురస్కార ప్రదానం కార్యక్రమంలో సాహితీవేత్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో వేదిక ప్రతినిధులు జలంత్రి రామచంద్రరాజు,ఇప్పలవలస గోపీ,గురజాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాఘవ లారెన్స్ దివ్యాంగుల మల్టీ టాలెంట్ డాన్స్ షోకు ప్రశంసలు

**విశాలాంధ్ర-గుర్ల:** విజయనగరం జిల్లాలో దివ్యంగా కళా కారులు 'రాఘవ లారెన్స్ దివ్యాంగుల మల్టీ టాలెంట్ డాన్స్ షో' సభ్యులు కాకినాడ లో చేయూత అవార్డ్స్ పంక్షన్ లో ఉగాది సందర్బంగా దేశభక్తి గీతాలకు డాన్స్ ప్రోగ్రాం చేశారు.గతంలో రాజమండ్రిలో జరిగిన ఘనతంత్ర దినో త్సవం సందర్భంగా చేయూత ప్రోగ్రాం చేశారు. ఇప్పుడు కాకినాడలో చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజషన్ వై. యస్.చిన్నారావు (చేయూత ఆర్గనైజర్, ప్రసిడెంట్) వీళ్ళ నలుగురు చేసే సేవ కార్యక్రమాలు, టాలెంట్ను గుర్తించి వీళ్ళకి డా.బి.ఆర్ అంబేద్కర్ పురస్కార అవార్డును సంస్థ తరుపున ప్రకటించారు. నెల్లిమర్ల మండలం సీతరాముడు పేట గ్రామానికి చెందిన యలమల రామాయమ్మ(రమ్య), డాన్సర్ బంగారి బుజ్జికి(రాజాం), డాన్సర్ ఆర్. చందు(సంతకవిటి), డాన్సర్ దూసి చిలిపి కృష్ణ (విరఘట్టం) గార్లకు అవార్డు, ప్రశంస పత్రమును, మెమొంటో, సాలువ సన్మానం కాకినాడ మేయర రాగిరెడ్డి చంద్రకళా దీప్తిచే ఘనంగా సన్మానం జరిగింది. కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు సుప్రీంకోర్టు హైకోర్టు అడ్వొకెట్స్ పలువురు ఉద్యోగ సంఘాల ప్రముఖులు, పాస్టర్లు వివిధరంగాలకు చెందిన ప్రముఖులు ముఖ్య అతిధులుగా ఉగాది సంబరాలులో పాల్గొన్నారు.వీరి టీం వైజాగ్ డాన్సర్ కె.నాగమణి గారు కూడా పాల్గొన్నారు.సమాజం దివ్యంగుల పట్ల సేవ భావం కల్గివుండాలని, దివ్యాంగులను చిన్నచూపు చూడరాదని దివ్యంగులు అయినా వీళ్ళను మేమే గుర్తించాం సమాజం గుర్తించాలి అని ఆ సంస్థ ప్రముఖులు చెప్పడం జరిగింది. ప్రతి ఒక్క దివ్యంగులలో ఏదో ఒక ప్రతిభ దాగివుంటుందని దానిని బయట ప్రపంచానికి పరిచయం చేయడమే వీరి లక్ష్యం మని ఈ నలుగురు దివ్యంగులు చెప్పారు.ప్రతి ఒక్కరూ వీళ్ళ టాలెంట్ను గుర్తించి జిల్లాలో వీరికి ఒక్క ప్రోగ్రామ్ అవకాశం కల్పించాలని వీరు కోరుకుంటున్నారు.వీరికి అవార్డ్స్ రావడం పట్ల మండలంలో జిల్లాలో పలువురు పెద్దలు,కొన్ని స్వచ్చంద సంస్థలు మరెన్నో అవార్డులు రివార్డులు అందుకోవాలని అభిలషించారు..

## ధాన్యం రవాణా బిల్లు బకాయిలు చెల్లించండి

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్:** ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు ధాన్యాన్ని ట్రాన్స్పోర్ట్ చేసే వాహనాలకు ట్రాన్స్పోర్ట్ బిల్లు బకాయిలు ఇవ్వాలని పలువురు కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ తో జనసేన పార్టీ నాయకులు గొర్లి చంటి, వంగల దాలినాయుడు ధాన్యం ట్రాన్స్పోర్ట్ చేసిన లారీలు, వ్యాన్ యజమానులు రాయపురెడ్డి మధు, కుమిలి రాంబాబు, కొర్లాపు నర్సింగరావు, తెర్లి సంతు, బడే చిన్నం నాయుడు, పాత కృష్ణమూర్తి నాయుడు తదితరులు కలిసి ధాన్యం ట్రాన్స్పోర్ట్ బకాయి బిల్లుల విషయమై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకదుర్గ మినీ ట్రాన్స్పోర్ట్ యూనియన్ తరపున పార్వతీపురం పిఎసిఎస్ తో ఒప్పందం కుదుర్చుకొని డిసెంబర్ నుండి జనవరి వరకు జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి, ఆయా మిల్లులకు లారీలు, మినీ వ్యాన్లతో ధాన్యాన్ని తరలించడం జరిగిందన్నారు. దానికి సంబంధించిన బాడుగ సుమారు రూ.2.50 లక్షలు ఇంతవరకు చెల్లించలేదన్నారు. చేతి డబ్బులు పెట్టుకొని డీజిల్ వేసుకొని ధాన్యాన్ని ట్రాన్స్పోర్ట్ చేయడం జరిగిందని, నెలలు తరబడి బిల్లులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని జాయింట్ కలెక్టర్ వద్ద వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే తమ ట్రాన్స్పోర్ట్ బిల్లు బకాయిలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ బిల్లులు చెల్లింపు వారం వారం జరుగుతుందని, ఇప్పటికే బిల్లులు దాదాపు చెల్లించడం జరిగిందని కనకదుర్గ మినీ ట్రాన్స్పోర్ట్ సంబంధించిన ట్రాన్స్పోర్ట్ వ్యవహారం తమ దృష్టిలో లేదని, తక్షణమే చెల్లింపు చర్యలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా వారు జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు.

## 30 మంది స్కూల్ విద్యార్థులకు స్టీల్గ్లాస్ ల పంపిణీ

**విశాలాంధ్ర-దత్తిరాజేరు:** మండలంలో గల టి బూర్జి వలస గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం జనసేన మండల పార్టీ అధ్యక్షులు చప్ప అప్పారావు చేతుల మీదుగా 30 మంది విధార్థులకు స్టీల్ గ్లాస్ లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగి జావ తీసుకొనుటకు పిల్లలు ఇంటికి వెళ్లిరావడం చూసి వాళ్ళ ఇబ్బంది లను గ్రహించి వాళ్లకి ఈ స్టీల్గ్లాస్ లు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కార్య నిర్వహణ కమిటీ అధ్యక్షులు మామిడి దుర్గాప్రసాద్, జనసేన నాయకులు ఏం.దుర్గారావు, బి.తిరుపతి, కె. భాస్క రరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతరహా పరిశ్రమల స్థాపనతో యువత ఆర్థిక స్వావలంబన సాధించాలి

### రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు

**విశాలాంధ్ర-పార్వతీపురం:** యువత ఆర్థికంగా బలోపేతం కావడానికి ఎన్నో పథకాలను కేంద్ర,రాష్ట్ర అమలుచేస్తున్నాయని, వాటిని యువత సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు గట్టిగా కృషిచేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే సవరపు జయమణి తెలిపారు.పార్వతీపురం పట్టణంలోని శారిక శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పేపర్ ప్లేట్స్ తయారుచేసే కుటుంబ పరిశ్రమని ఆమె చేతులమీదుగా ప్రారంభం చేశారు. ఈసంధర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న తరహా, కుటీర పరిశ్రమలు స్థాపనకు ఇస్తున్న ప్రాధాన్యత, అమలు చేస్తున్న పలు పథకాలను తెలుసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని వైఎస్ జగన్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి చేస్తున్న కృషిని కొనియాడారు. ఎస్సీ కమిషన్ కార్యక్రమాలను వివరించారు.

## కొత్తవలస ఇన్చార్జి తాసిల్దారుగా హేమంత్ కుమార్

**విశాలాంధ్ర-జామి:** కొత్తవలస మండల ఇన్చార్జి తాసిల్దారుగా జామి తహసిల్దార్ జి. హేమంత్ కుమార్ బాధ్యతలు నిర్వహించనున్నారు .ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఏ.సూర్యకుమారి ఆదేశాలను జారీ చేశారు. ప్రస్తుతం కొత్తవలస తాసిల్దారుగా పనిచేస్తున్న ప్రసాదరావు రెండు నెలల పాటు సెలవు పై వెళ్లడంతో ఇన్చార్జి బాధ్యతలను జామి తాసిల్దార్కు అప్పగించారు. అత్యంత క్లిష్టమైన మండలంగా పేరుగాంచిన కొత్తవలసలో హేమంత్కుమార్ భాద్యతలు స్వీకరించనున్నారు .

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

**విశాలాంధ్ర-శృంగవరపుకోట :** మండలంలోని వెంకటరమణపేట గ్రామం వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయంపై స్థానికులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. శృంగవరపుకోట పట్టణం నుంచి ముగ్గురు యువకులు బొద్దాం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారని, ఈ క్రమంలో ఎదురుగా వెళ్తున్న ఆటోను తప్పించే క్రమంలో రేకుల లోడుతో వెళ్తున్న టాటా ఏస్ వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బైక్ వెనుకభాగంలో కూర్చున్న వి.కృష్ణ(20) అనే యువకుడు వాహనంపై వున్న రేకుకు ఇతని బట్టలు తగిలి చిక్కుకు పోవడంతో టాటాఏస్ వాహనం 50 మీటర్లు ఈడ్చుకుపోయిందన్నారు. ఈ ప్రమాదంలో మిగతా ఇద్దరూ క్షేమంగా బయటపడ్డారని తెలిపారు. గాయపడ్డ యువకుడిని ఎస్.కోట సీహెచ్సీకి తరలించగా ప్రథమ చికిత్స చేసిన అనంతరం పరిస్థితి విషమంగా వుండటంతో విజయనగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు విషయంపై ఎస్ఐ తారకేశ్వరరావును వివరణ కోరగా తమకు ఇప్పుడే తెలిసిందని, వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై సీఎంకు వివరించిన కళావతి

**విశాలాంధ్ర-పాలకొండ/భామిని:** నియోజకవర్గ సమస్యలపై సీఎం జగన్మోహన్రెడ్డికి పాల కొండ ఎమ్మెల్యే వి.కళావతి గురువారం వినతి పత్రం అమరావతిలో కలిసి సమర్పించారు. ఈ సందర్భంగా సీఎం దృష్టికి నియోజకవర్గం పరిధిలో సీతంపేట, వీరఘట్టం, భామిని, పాలకొండ మండలాల్లో ప్రధాన మైన అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు, ఏనుగుల వలన నష్టపోయిన పంట నష్టాలను రైతులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే ఏనుగులను తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని, వంశధార ఫ్లడ్ కెనాల్ నుంచి పిల్ల కాలువ మంజూరు చేసి చిన్న దిమిలి గ్రామంలో 800ఎకరాలకు సాగునీరు కల్పించాలని, అలాగే చెరువులకు నీటిని మళ్లించాలని, పీహెచ్సీలను సీహెచ్సీలుగా అప్గ్రేడ్ చేయాలని, వ్యవసాయ రైతులకు పనిముట్లు, యంత్రాలు అందజేయాలని, 50శాతం వందశాతం గిరిజన జనాభా కలిగిన రెవెన్యూ గ్రామాలను ఐదవ షెడ్యూల్ ఏరియాలో చేర్పించాలని, అంగన్వాడీ భవనాలనునూతన భవనాలను మంజూరు చేయాలని, ఇరిగేషన్ పనులను పునరుద్దరణ చేయాలని, స్థానిక ఏరియా ఆసుపత్రిని బ్లడ్బ్యాంకు, లిఫ్ట్ సిబ్బంది ఉండేందుకు క్వార్టర్లు, ఆసుపత్రిని ప్రక్షాళన చేసేందుకు నిధులు మంజూరు చేయాలని తదితర అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## కొత్తగా బ్యాంకు శాఖలకు ప్రతిపాదనలు

**విశాలాంధ్ర-పార్వతీపురం :** జిల్లాలో ఆరు కొత్త బ్యాంకు శాఖల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. గురువారం ఒక ప్రకటనను విడుదల చేశారు. గత జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశంలో కొత్తబ్యాంకు శాఖల ఏర్పాటును చర్చించామని, ఈమేరకు ప్రతిపాదనలు తయారుచేసి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి కూడా పంపించడం జరిగిందని చెప్పారు. జియ్యమ్మవలస మండలం బొమ్మిక, భామిని మండలం గురండి గ్రామాల్లో భారతీయ స్టేట్ బ్యాంకు శాఖలు ఏర్పాటుకు, కొమరాడ మండలం గంగరేగు వలస, పాచిపెంట మండలం మత్తుమూరు గ్రామాల్లో బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖలు, కురుపాం మండలం మొండెంఖల్లు, పాచిపెంట మండలం పి.కోనవలస మండలంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు ఏర్పాటుకు ప్రతిపాదించారు. భారతీయ స్టేట్బ్యాంకు ఇప్పటికే సర్వే చేపట్టింది. జియ్యమ్మవలస మండల కేంద్రంలోను, భామిని మండలం బత్తిలిలోను బ్యాంకు శాఖలను ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నట్లు తెలియజేసింది. కొత్త బ్యాంకు శాఖలు ప్రారంభమయితే ఆయా ప్రాంతాల్లో బ్యాంకు సేవలు విస్తృతం అవుతాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల క్రింద అందుతున్న ఆర్థిక సహాయం తమ దగ్గరలోని శాఖలలో లభ్యం అవుతాయి. ప్రస్తుతం విస్తరిస్తున్న ఆధునిక బ్యాంకు సేవలు ప్రజలకు మరింత చేరువై జీవితాల్లో మార్పులు రాగలవని జిల్లా కలెక్టర్ అన్నారు.

## చిన్న పిల్లల్లో రక్తహీనత నివారణ దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలి : డిఐఒ

**విశాలాంధ్ర-బెలగాం :** విద్యార్థులు, చిన్న పిల్లల్లో రక్తహీనత నివారణ దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. గురువారం సీతానగరం మండలం పణుకుపేట, కాసాపేట గ్రామాల్లో పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు రక్తహీనత, అందుకు గల కారణాలను, వాటి లక్షణాలు, నివారణ చర్యలపై క్షుణ్ణంగా వివరించి అవగాహన కల్పించారు. రక్తహీనత నివారణకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించారు. అదేవిధంగా పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు ఐరన్ మాత్రలను వేయించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్య స్థితిని పర్యవేక్షించి సంబంధిత రికార్డులను, దగ్గరుండి పిల్లల బరువును పరిశీలించారు. పిల్లలకు క్రమం తప్పకుండా వారానికి రెండుసార్లు ఐరన్ సిరప్ లను ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కాసాపేట గ్రామంలో హెల్త్ వెల్నెస్ కేంద్రాన్ని సందర్శించి ఓపి రికార్డులు, మందులను పరిశీలించారు. అక్కడ గర్భిణీల ఆరోగ్య పర్యవేక్షణ చేశారు. గ్రామ ఆరోగ్య పారిశుధ్య, పోషకాహార కమిటీల సమావేశాలను ప్రతి నెలా తప్పకుండా నిర్వహించాలని, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. రామకృష్ణ, సిహెచ్ ఈశ్వరరావు, సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది శైలజ, శ్రీదేవి, ఆశాకర్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తవలసలో టీడీపి విజయోత్సవ సభ

**విశాలాంధ్ర-పార్వతీపురం:** ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీతో పాటు రాయలసీమలో రెండు ఎమ్మెల్సీలను టీడీపీ దక్కించుకోవడంతో నియోజకవర్గం ఐటిడిపి కో-ఆర్డినేటర్, మాజీ పట్టణ కౌన్సిలర్ బార్నాల సీతారాం, డాక్టర్ భానుప్రసాద్, కొత్తవలస గ్రామంకు చెందిన 8వవార్డ్ కౌన్సిలర్, టిడిపి నేత కోరాడ నారాయణరావుల ఆధ్వర్యంలో విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. పట్టభద్రుల ఘన విజయోత్సవం, కౌన్సిలర్ రెండు సంవత్సరాల విజయోత్సవం, రియల్ టిడిపి యువగలం కార్యక్రమాలను వారంతా కలిసి ఉత్సాహ భరితంగా నిర్వహించారు. పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు ,అభిమానులు తరలివచ్చి, 2024 ఎలక్షన్లో ఇదే తరహాలో కష్టపడి పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని తెలిపారు. యువగళంతో యువతరం ముందుకు వచ్చిందన్నారు. ఐటీడీపి ఏర్పడ్డాక యువత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచేస్తున్నారని సీతారాం తెలిపారు.

## ఘనంగా తెలుగు సంవత్సరం ఉగాది ఉత్సవాలు

### ఘనంగా ప్రజా గ్రంధాలయాలం 10వ వార్షికోత్సవం

**విశాలాంధ్ర-చీపురుపల్లి :** జి.అగ్రహారం ప్రాథమిక పాఠశాల అవరణంలో నిర్వహిస్తున్న ప్రజా గ్రంథాలయాలం 10వ వార్షికోత్సవం సందర్భంగా ఆశయ యూత్ అసోసియేషన్ వారి అధ్వర్యంలో ఘనంగా జరిగింది. తెలుగు సంవత్సరం శ్రీ శోభకృత్ నామ సంవ త్సరం ఉగాది పర్వదిన విద్యార్థులకు మన తెలుగు సంస్కృతి సంప్రదాయం గ్రంధా లయాలంపై పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సోషల్ స్టేట్ ర్యాంక్ ఉపాధ్యాయులు డోల నాగరాజు మాట్లాడుతూ చిన్న తనం నుండే మన సంస్కృతి సంప్రదాయాలు గురించి విద్యార్థులు. తెలుసుకోవాలని ప్రతి రోజు గ్రంధా లయాలంలో పుస్తకపఠనం పెంపొందించుకోవాలని నిరంతరం కష్టపడి తత్వంతో వుండాలని అన్నారు. ఆశయసంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ మంచి పుస్తకాలు చదివి. ఉన్నతమైన స్థానంలో వెళ్ళలని, చిన్నతనం నుండి పుస్తకాలు చదివే అలవాటు చేసుకో వాలన్నారు. ఉపాధ్యాయులు డోల నాగరాజు ఆర్థికసాయంతో బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ప్రతిభా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు, ఉగాది సందర్భంగా విద్యార్థులు సంప్రదాయంగా వచ్చిన వారికి ప్రత్యేక బహుమతులు ప్రదానం చేసారు. కార్యక్రమంలో డి.శ్రీను విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

**విశాలాంధ్ర-వేపాడ:** మండలంలోని చిరతపాలెం జంక్షన్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ గాయాలపాలైంది. దేవరాపల్లి 108 సిబ్బంది అందించిన వివరాల ప్రకారం శృంగవరపుకోట పట్టణానికి చెందిన పిల్లి శివప్రసాద్(30) తన భార్య పిల్లి కుమారి (25), ఇద్దరు పిల్లలతో కలిసి బయలుదేరి కోటపాడు వెళ్తుండగా మండలంలోని చిరతపాలెం జంక్షన్ సమీపంలో బక్కునాయుడు చెరువుగట్టు రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి ఉండటం వలన గోతులోపడి ద్విచక్ర వాహనం బోల్తా పడింది.ఈ ప్రమాదంలో కుమారి తలకి బలమైన గాయం తగలడంతో అపస్మారక స్థితికి చేరుకుంది.ప్రమాద స్థలంలో ఉన్న స్థానికులు వెంటనే108 వాహనానికి సమాచారం అందించగా స్థానిక పీహెచ్సీ అంబులెన్స్ అందుబాటులో లేకపోవడం వలన దేవరాపల్లి108 సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రురాలను శృంగవరపుకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్.అండ్.బి అధికారుల నిర్వహిస్తున్న సోంపురం-ఆనందపురం రోడ్డు నిర్మాణం పనుల నాణ్యత లోపం వలనే ఈ ప్రమాదం సంభవించిందని స్థానికలు గుసగుసలాడుతున్నారు.

## కబ్జాదారుల వద్దనున్న భూములను నిరుపేదలకు ఇవ్వాలి

**విశాలాంధ్ర-మెంటాడ :** కబ్జాదారులవద్దనున్న నిరుపేదలకు ఇవ్వాలని గురువారం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కౌలురైతులసంఘ జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాములు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా డిపట్టా, సీలింగ్ భూములలో సాగులోవున్న నిరుపేదలు తమ భూములను భూకబ్జా దారులు చేతిలో వున్నాయని, రెవిన్యూ అధికారులు మద్దతుతో కబ్జాదారులు తమగుప్పిట్లలలో వున్నాయని రాములు ఆరోపించారు.ఆయా భూములను భూకబ్జా దారులు నుంచి నిరుపేదలకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం మండల డిప్యూటీ తహశీల్దార్ వెంకటరావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి తామారాపల్లి సోములు,పంచాలి రాములమ్మ, పెరుమాళ్ వీరమ్మ,గుమడాపు అప్పలస్వామి,గుమడాపు ముత్యాలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణపై దృష్టిసారించండి

### స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ అస్మా పర్వీన్



**విశాలాంధ్ర-బొబ్బిలి:** స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విధులు పై ప్రత్యేక దృష్టి సారించాలని స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో జిల్లా అడిషనల్ ఎస్పీ అస్మాఫర్వీన్ ఆదేశించారు. గురువారం బొబ్బిలి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ కార్యాలయంలోతెర్లాం, బాడంగి, రామభద్రపురం మండలం మహిళా పోలీసులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ అస్మా పర్వీన్ మాట్లాడుతూ మహిళా పోలీసులు మాదకదృవ్యాల పైనా, నాటుసారా, అక్రమ మద్యం మీద ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బాలికలకు, మహిళ లకు సంబంధించిన సమస్యలపై కౌన్సిలింగ్ లు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమం లో ఎస్.ఈ.బి. సీఐ జైభీమ్ పాల్గొన్నారు.

## ఆత్మ ఆధ్వర్యంలో గులిచోడి పై శిక్షణ

### ఏపిసీఎస్ఎఫ్ రీజనల్ ట్రైనింగ్ అధికారి హేమసుందర్

**విశాలాంధ్ర-పాచిపెంట:** కేసరి గ్రామంలో రైతు మీసాల మోహన్ రావు వినూత్న పద్ధతిలో పండిస్తున్న గులి చోడి విధానంపై వ్యవసాయ సాంకేతిక యాజమాన్యసంస్థ(ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అధ్యక్షతన రీజనల్ ట్రైనింగ్ అధికారి హేమసుందర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ సీ ఎస్ ఎఫ్ రీజనల్ ట్రైనింగ్ ఆఫీసర్ హేమసుందర్ మాట్లాడుతూ ప్రకృతి సేద్య పద్ధతులలో గులిచోడి మొట్టమొదటిగా పాచిపెంట మండలంలో కేసలిలో పండించడం ఆనందదాయకమని అత్యధిక చోడి పంట దిగుబడులు పొందడానికి గులి రాగి విధానం ఒక నూతన సాంకేతిక విప్లవమని దీనిని కేసరి గ్రామం నుండి మండలం మొత్తానికి తీసుకువెళ్లాలని కోరారు 15 నుండి 20 బస్తాల వరకు దిగుబడులు పొందిన సంఘటనలు ఉన్నాయని కాబట్టి రైతులు గుళి చోడి విధానంపై దృష్టి పెట్టాలని కోరారు అత్యధిక పంట దిగుబడి పొందాలంటే భూములు సారవం తంగా ఉండాలని పశువుల గెత్తం లభ్యత లేని ప్రస్తుత తరుణంలో భూమి సారవంతం కావాలంటే నవధాన్యాలు సాగు చేసి భూమిలో కలిగి ఉండాలని దీనివలన సేంద్రియ కార్బన్ శాతం పెరిగి ఆరోగ్యవంతమైన అధిక దిగుబడులు సాధ్యమని తెలిపారు రైతు మోహన్ రావు మాట్లాడుతూ అదు గున్నర దూరంలో 12 రోజుల వయసున్న నారును ఒక్కొక్క మొన మాత్ర మే నాటడం జరిగిందని అనంతరం 15 రోజులకు మరియు 35 రోజులకు అంతర కృషి ద్వారా కలుపు నివారణ చేశామని నాటిన 15 రోజుల నుండి వారానికి ఒకసారి 200 లీటర్ల ద్రవ జీవామృతం చొప్పున మూడుసార్లు వేయడం జరిగిందని 20 రోజులకు మరియు 30 రోజులకు రెండుసార్లు చెక్కను పంటపై లాగడం జరిగిందని ప్రస్తుతం పిలకల సంఖ్య 35 నుండి 40 వరకు ఉన్నాయని సాంప్రదాయ చోడి పంట సాగు విధానంతో పోలిస్తే గులి చోడి పద్ధతి చాలా బాగుందని తెలిపారు అనంతరం గ్రామ రైతులకు గులిచోడి క్షేత్రాన్ని చూపించి గ్రామ వ్యవసాయ సహాయకులకు మరియు ప్రకృతి సేద్య అధికారులకు సమావేశం నిర్వహించి గడపగడపకు నవధాన్యాల సాగును మరియు గుళిరాగి పద్ధతులను తీసుకువెళ్లే విధంగా పనిచేయాలని ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో చిరుధాన్యాల సాగును పెంచాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ హైమావతి ప్రకృతి సేద్య అధికారులు యశోదమ్మ బాలకృష్ణ తిరుపతి నాయుడు వి ఏ ఏ లు మరియు రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కోళ్ళకు ఉగాది శుభాకాంక్షలు

**విశాలాంధ్ర-వేపాడ:** శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారికి వేపాడ మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు బుధవారం ఎల్ కోటలో కోళ్ళ లలిత కుమారి తన స్వగృహంలో ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ నాయకులకు కార్యకర్తల కుటుంబాలు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె కోరుతూ అలాగే తెలుగుదేశం పార్టీ గెలుపునకు అలాగే నియోజకవర్గంలో తన ఎమ్మెల్యేగా గెలిపించాలని కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రానున్న ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసే బాధ్యత మనందరిపై ఉందని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సైనికుల్లా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఉగాది శుభాకాంక్షలు తెలి యజేసిన వారిలో వేపాడ మండలం మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకట రమణ. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, మాజీ ఎంపీటీసీ వేచలపు జగ్గీ బాబు,గుంటపల్లి దేముడు నాయుడు, బోజంకి మహేష్, చల్లా వెంకటరావు, గోకాడ నాగభూషణం, కోన సత్య రావు, ఏడువాక రామకృష్ణ జొన్నపల్లి రమణ, గోకాడ సత్యం, బూసరి కృష్ణ, నాగిరెడ్డి ముత్యాల నాయుడు, రండి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంటిపన్ను రూ. 4కోట్ల 2లక్షల వసూలు: డిపిఓ

**విశాలాంధ్ర-సీతానగరం:** మన్యం జిల్లాలో ఇంటి పన్నులు రూ.4కోట్ల 86లక్షల డిమాండులో ఇంతవరకు రూ. కోట్ల 2లక్షల రూపాయలు వసూలు చేయడం జరిగిందని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ తెలిపారు.గురువారం మండల కేంద్రంలోని పెదబోగిలి మేజర్ పంచాయతీలోని చెత్త సంపద కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఇక్కడ చెత్తసంపద కేంద్రం నిర్వహణ, వానపాముల పెరుగుదల, వ్యర్థ పదార్థాలతోను,చెత్తతో తయారు చేస్తున్న సేంద్రియఎరువులుపట్ల, వర్మీ ఉత్పత్తిపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మోడల్ చెత్త సంపద కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం నియోజక వర్గంలోని గ్రీన్ అంబాడుదర్లకు, పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు, ఇంజినీరింగ్, వ్యవసాయశాఖ సహాయకులకు ఈనెల 28, 29 తేదీల్లో బ్యాచుల వారీగా శిక్షణ ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో తాగునీరు, క్లోరినేషన్, వీధిలైట్లు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని 15వ ఆర్థిక సంఘం నిధులను వెచ్చించి పనులు చేయాలని కో రారు. గ్రామాల్లో ఇంటి పన్నులు వసూలువేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. దీంతో పాటు గ్రీన్ అంబాసిడర్ల వేతనాలు కూడా ఈ నిధుల నుండే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలోఈఓపిఆర్డీ వర్మ, పంచాయతీ ఈఓ వెంకటరావు, గుమస్తా రమేష్, గ్రీన్ అంబాసిడర్ గౌరీ సిబ్బంది పాల్గొన్నారు.

## అరటి, మొక్కజొన్న రైతుల్ని ఆదుకోవాలి

**విశాలాంధ్ర-కురుపాం:** నియోజకవర్గం లోగల జియ్యమ్మ వలస గరుగుబిల్లి కొమరాడ కురుపాం మండలాలలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, గాలులకు అరటి మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని వెంటనే ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందించాలని కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టీ జగదీశ్వరి డిమాండ్ చేశారు. గురువారం కుదమ చింతల బెలగాం, పంచాయతీల పరిధిలో జగదీశ్వరి తెలుగుదేశం పార్టీ నాయకులు పర్యటించి నష్టపోయిన అరటి మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు .క్షేత్రస్థాయి అధికారులు పంటలను పరిశీలించి తగు నివేదికలు జిల్లా అధికారులకు అందిం చాలని అరటి మొక్కజొన్న రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలన్నారు కురుపాం నియోజకవర్గం లో అధిక శాతం మంది రైతులు వాణిజ్య పంటలైన అరటి మొక్కజొన్న పంటలు వేస్తున్నారని అకాల వర్షాలు గాలులు వేయడంవల్ల ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయారని జగదీశ్వరి తెలిపారు. సకాలంలో అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఈ విషయమై నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటు అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ అరకు పార్లమెంటు పార్టీ రైతు అధ్యక్షులు దేవకోటి వెంకట నాయుడు కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రైతు అధ్యక్షులు గురనా శ్రీరామమూర్తి నాయుడు కార్యదర్శి త్రినాథ నాయుడు తోటపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సత్యం నాయుడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల కు ఘన నివాళులు

**విశాలాంధ్ర-శృంగవరపుకోట:** ఎస్.ఎఫ్.ఐ, డీ.వై.ఎఫ్.ఐల ఆధ్వర్యంలో స్వర్గీయ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ 1931 మార్చి 23న లాహుల్ కుట్ర కేసులో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులకు ఉరి తీయడం జరిగిందని, వీరు నిజమైన దేశభక్తులని గుర్తు చేశారు. చిన్నవయసులోనే తమ ప్రాణాలను ఈ దేశానికి అంకితం చేశారన్నారు. ఈ దేశం కోసం స్వతంత్ర పోరాటంలో ఎటువంటి పాత్రలేని ఆర్ఎస్ఎస్ అలియాస్ బిజెపి వాళ్లు ఈరోజు దేశభక్తులు అంటూ ఈ దేశాన్ని ముక్క ముక్కలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ దేశ సర్వసంపదలను విదేశీ, స్వదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజా, కార్మిక, రైతాంగ సమస్యలు పరిష్కరించకుండా ప్రజల మధ్య మత ఘర్షణలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఈ దేశ ప్రజల పైన ఆర్థిక భారం మోపడంతో పాటు సర్వహక్కులను హరిస్తూ రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను హరిస్తున్నారని స్పష్టం చేశారు. నాడు బ్రిటిష్ వాడు విడిచి వెళ్లినటువంటి దుర్మార్గపు విధానాలను నేడు ఆర్ఎస్ఎస్ అలియాస్ బిజెపి మతోన్మాద పార్టీ అమలు చేస్తోందని ఆరోపించారు. బ్రిటిష్ వాడిని తరిమికొట్టినట్టుగా నేడు భారత్లో అధికార పీఠంలో ఉన్న బీజేపీని తరిమికొట్టాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అయినటువంటి భారత దేశంలో అనవసరమైనటువంటి మత ఘర్షణ సృష్టించి వారి మతోన్మాద రాజకీయ అజెండాను ముందుకు తీసుకెళ్తున్నారని వెల్లడించారు. అమరవీరుల సాక్షిగా వారు ఏ కలలయితే కన్నారో ఆ కలలను నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చిన్న బాబు, డివైఎఫ్ఐ నాయకులు సిహెచ్ ముత్యాలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## దేశభక్తికి, స్వేచ్ఛకు, త్యాగనిరతికి ప్రతీక భగత్సింగ్

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్:** భరతమాత దాస్య శృంఖలాలు తెంచేందుకు చిరునవ్వుతో ఇరవైమూడేళ్లకే ఉరికంబమెక్కిన వీర కిషోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్లని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తోట రమేష్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బంటు ప్రవీణ్ కుమార్, డి. పండు, పి. రాజశేఖర్ అన్నారు. భగత్ సింగ్ 92 వ వర్ధంతి సందర్భంగా గురువారం పార్వతీపురం పట్టణ పాత బస్టాండ్ కూడలి వద్ద గల భగత్ సింగ్ విగ్రహానికి డివైఎఫ్ఐ, ఎఫ్ఎఫ్ఐ, యుటిఎఫ్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ అతని సహచరులు భారత దేశ దాస్య శృంఖలాలు తెంచేందుకు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలను, మైనారిటీలను నిరక్షరాస్యులను చేసి దేశాన్నీ అజ్ఞాన అంధకారంలోకి నెట్టేసిన పెత్తందారీతనం పోవాలన్నా స్వాతంత్రం సాధనతో పాటు విప్లవం వర్ధిల్లాలని నినదిం చిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని, నేటి యువతరానికి ఆదర్శమని అన్నారు. డబ్బైఐదేల్లా స్వాతంత్ర్య కాలంలో కూడా విద్యా, వైద్యం, ఉపాధి అందని ద్రాక్షల మారు తుందని భగత్ సింగ్ పోరాటస్ఫూర్తితో రాజ్యాంగం కల్పించిన హక్కులకై విద్యార్థులు, యువకులు ఉద్యమిం చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు సొంటేన. భాస్కరరావు, కూర్మా రావు, ఎస్.భారత్కుమార్, కె.భాస్కరరావు, పి.దుర్గా ప్రసాద్, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వాతావరణ దినోత్సవంపై అవగాహన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రపంచ వాతావరణ దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న నడక మైదానంలో వాతావరణ దినోత్సవాన్ని క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు (సి.హెచ్. రమణ) నిర్వహించారు. వాతావరణ ప్రాముఖ్యతను, సభ్యులకు ప్రముఖ సంఘ సేవకులు, మేధావి డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ప్రతి సంవత్సరం ప్రపంచ వాతావరణ దినోత్సవం కోసం ఒక నినాదాన్ని ప్రకటిస్తుందని, ప్రకృతి సహజ ఆవాసాలపై వాతావరణ మార్పులు చూపే ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవ సలహా దారులు ఎ.తిరుపతిరావు, ఉపాధ్యక్షుడు వై.నలమరాజు, జాలీ వాకర్ గోవింద్, క్లబ్ సీనియర్ సభ్యులు వి.శ్రీనివాసరావు. టి.ఆదినారాయణ, ఆర్.సి.హెచ్. అప్పల నాయుడు, పైడయ్య, పెనుమత్స అప్పలరాజు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌లు నిజమైన దేశభక్తులు

విశాలాంధ్ర - పార్వతీపురం: దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌లు నిజమైన దేశభక్తులని ప్రముఖ కథారచయిత, కవి గంటేడ గౌరునాయుడు, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి లోచర్ల రమేష్‌లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గిరిజన సామాజిక భవనంలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల వర్ధంతి సభను నిర్వహించారు. విద్యా ర్థులు సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు చుక్క పారి నాయుడు మాష్టారు, గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాలక రంజిత్ కుమార్, చందు, గిరిజన నిరుద్యోగ సంఘం నాయకులు, ఆరిక ప్రభాకర్, బొండపల్లి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని భగత్ సింగ్ విగ్రహం వద్ద పలువురు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## వ్యాసరచన మెళకువలపై సదస్సు

విశాలాంధ్ర - శృంగవరపుకోట: గురజాడ అప్పారావు నుండి వ్యాసపదం విరివిగా వ్యవహారంలోకి వచ్చిందని ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ హెచ్‌ఓడి ఆచార్య వెలిదండ నిత్యానందరావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన మెళకువలు అను అంశంపై నిర్వహించిన జాతీయ అంతర్జాల సదస్సులో నిత్యానందరావు గురువారం మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస లక్షణాలు, వ్యాస రచనా పద్ధతులు, వ్యాస రకాల గురించి కూలంకషంగా వివరించారు. ఆంగ్ల భాష ప్రక్రియ నుంచి తెలుగులోకి వచ్చిన వ్యాసాన్ని మొదట ప్రమేయం అని సామినేని ముద్దు నరసింహం పిలిచేవారని, గురజాడ అప్పారావు నుంచి వ్యాస పదం విరివిగా వ్యవహారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షురాలు రేచర్ల శ్రీలక్ష్మీ నిత్యానందరావు రచించిన "విశ్వవిద్యాలయాలలో తెలుగు పరిశోధన" పుస్తకం పిహెచ్‌డి పరిశోధకులకు కరదీపిక వంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రమేష్ కుమార్, డా.సి.వి.యస్.రవీంద్రనాథ్, వాసుదేవరావు, ఈరన్న, భాస్కర్ రావు, శ్రీనివాసరావు, సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాల్లో గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర - పార్వతీపురం: మన్యం జిల్లాలో కొత్తగా గిరిజన గురుకులాల్లోని చేయనున్న నియామకాల్లో గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు పీఓకు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడంతో గిరిజన నిరుద్యోగులు నిరాశతో ఉన్నారని, గిరిజన గురుకులంలో గిరిజన నిరుద్యోగ అభ్యర్థులతో పోస్టులు నింపాలన్నారు. గతంలో ఏకలవ్య ఉపాధ్యాయుల ఉద్యోగాలలో గిరిజనేతరులకు అవకాశం ఇచ్చారన్నారు. దీనితో గిరిజన నిరుద్యోగ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని, ఈసారైనా గిరిజన గురుకులంలో గిరిజనులకు అవకాశాలు ఇవ్వాలని, ఈ నియామకాలలో రోస్టర్ పాయింట్ విధానాన్ని రద్దుచేసి పూర్తి స్థాయిలో గిరిజన సంస్థలో గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు దుక్క సీతారాం, ఆరిక చంద్రశేఖర్, పల్ల సురేష్ పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - బొబ్బిలి: నేటి యువత విద్యపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత స్థాయి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జిల్లా అడిషనల్ ఎస్పీ అస్మా పర్వీన్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్ ఆధ్వర్యంలో మండలం పిరిడి గోకుల్ విద్యాసంస్థల్లో విద్యార్థినీ, విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు మానవ జీవితాలను ఏ విధంగా చిత్తు చేస్తుందో తెలిపారు. మాదక ద్రవ్యాల వాడకం వలన చట్ట పరమైన శిక్షల గురించి వివరించారు. అంతే కాకుండా మాదక మాదకద్రవ్యాలకు అలవాటు పడిన యువతలో నేరప్రవృత్తి అనేది ఏవిధంగా ఏర్పడుతుందో మాదక ద్రవ్యాల నుంచి ఏ విధంగా బయటపడాలో సూచించారు. ఈ కార్యక్రమంలో గోకుల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత, ఇతర అధ్యాపకులు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఏఏసీ అక్రిడేషన్ కార్యశాల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జేఎన్‌టీయూ గురజాడ, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సంయుక్తంగా గురువారం ఎన్ఏఏసీ అక్రిడేషన్ కార్యశాల నిర్వహించారు. ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ కె.రామ్మోహన్‌రావు విచ్చేసి మాట్లాడారు. అన్ని కళాశాలలో తప్పకుండా అక్రిడేషన్‌కి అప్లై చేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలలకు చెందిన ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చి ప్రోత్సాహం అందించారు. ఎన్ఏఏసీ అక్రిడేషన్ అన్ని ఉన్నత విద్యాసంస్థలకు తప్పనిసరి అని జీవో 20, 21 ఫిబ్రవరిలో తీసుకువచ్చారని తెలియజేశారు. ఎన్ ఏ ఏ సి అక్రిడేషన్ వలన విద్యాసంస్థలకు ప్రపంచస్థాయి గుర్తింపు రావడంతో పాటు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 110 మంది ప్రిన్సిపల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్లు తదితరులు హాజరయ్యారు.

## కోట కొండకి ఎట్టకేలకు 108

విశాలాంధ్ర- కురుపాం : మండలంలో జి. శివడ పంచాయితీ లో పరిధిలోగల గిరి శిఖర గిరిజన గ్రామమైన కోటకొండ లో బిడ్డిక సువాసిని అనే నిండు గర్భిణీ పురిటినొప్పులతో బాధపడుతుండగా వారి బంధువులు 108 వాహనానికి ఫోన్ చేయడంతో మొదటిసారిగా బుధవారం వారి గ్రామానికి వచ్చి ఆమెను మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడ మగ బిడ్డకు ఆమె జన్మనిచ్చింది. ఈ సందర్భంగా ఆ గిరిజన ప్రజలు మాట్లాడుతూ పంచాయితీ కేంద్రమైన జి.శివడ నుండి మా గ్రామానికి ఎనిమిది కిలోమీటర్లు కొండ మీదగా నడిచి ఎక్కే వాళ్ళమని అత్యవసర సమయంలో గర్భిణీకైనా, ఆరోగ్యం బాగోలేక అనారోగ్య స్థితిలో ఉన్న సమయంలోనైనా డోలీమాతతో పంచాయతీ కేంద్రానికి తరలించి అక్కడనుండి ఆటో ద్వారా ఆస్పత్రికి తీసుకు వెళ్లే వాళ్ళమని మార్గమధ్యంలో కొందరు ప్రాణాలు విడిచే పరిస్థితి ఉండేదని కానీ ఐటీడీఏ ద్వారా రహదారి నిర్మాణం జరగడంతో ద్విచక్ర వాహనాలు ఆటోలు రాకపోకలు జరుగుతున్నాయని దీంతో డోలి మాత తప్పి ఆరోగ్యాలు కాపాడుకోవచ్చని చాలా సంతోషంగా ఉందని ప్రభుత్వానికి అధికారులకు ఆ గ్రామ గిరిజన ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జూనియర్ సైంటిస్టుగా బౌరోతు అనీల్ కుమార్

విశాలాంధ్ర - వంగర: మండలంలో కొప్పర గ్రామానికి చెందిన బౌరోతు అనీల్ కుమార్ బెల్ కంపెనీలో జూనియర్ సైంటిస్టుగా ఎంపికయ్యారు. బెల్ కంపెనీలో జూనియర్ సైంటిస్ట్‌గా ఎంపిక కావడం ఆయన ఎంతో ప్రతిభకనబర్చారని చెప్పక తప్పదు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన అనీల్ కుమార్ విద్యాభ్యాసం తన స్వగ్రామమైన కొప్పరలోనే ప్రాథమిక విద్య నుంచి, హైస్కూల్ విద్య వరకూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాగింది. ఆ తరువాత నూజివీడులో గల ట్రిపుల్ ఐటీ చేశారు.బెంగళూరులో మీడియా టెక్ సాఫ్ట్వేర్ కంపెనీలో ఇంజనీర్‌గా పని చేస్తూ అనీల్ కుమార్ జూనియర్ సైంటిస్ట్ గా ఎంపికయ్యారు. కుటుంబ సభ్యులు శీలంకి ఫకీరు నాయుడు, వెంకటరమణ, చక్రపాణి హర్షం వ్యక్తం చేశారు.

# టీడీపీ నేతల వైఖరి హాస్యాస్పదం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: తప్పుడు ఆరోపణలు చేస్తున్న టీడీపీ నేతల వైఖరి హాస్యాస్పదంగా ఉందని వైసీపీ మండల అధ్యక్షులు నడిపేన శ్రీనివాస రావు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, జెడ్పీటీసీ సభ్యులు కెల్ల శ్రీనివాసరావు, జొన్నవలస పీఏసీఎస్ అధ్యక్షులు కెల్లా త్రినాధులు అన్నారు. గురువారం నగరంలోని మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఇటీవల టీడీపీ నేతలు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామిపైన, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపైన చేసిన తప్పుడు ఆరోపణలకు నిరసనగా ధర్నా చేపట్టారు. టీడీపీ జన్మభూమి కమిటీల పేరుతో ప్రజాధనాన్ని దోపిడీ చేసిన సంగతి నిజం కాదా, సిగ్గు సిగ్గు, అమరావతి పేరుతో 1100 ఎకరాల దోపిడీ సిగ్గు సిగ్గు, పోలవరం, పట్టిసీమ దోపిడి సిగ్గు సిగ్గు, స్కిల్ డెవలప్మెంట్ దోపిడీ సిగ్గు సిగ్గు, విజయనగరం మండలంలో ద్వారపూడి, దుప్పాడ గ్రామాలలో టిడిపి నేతల భూ కబ్జాలు, అవినీతి సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు. టిడిపి నేతల భూకబ్జాలపై తగు విచారణ చేసి, చర్యలు చేపట్టాలని కోరుతూ మండల ఆర్ఐకి వినతిపత్రాన్ని అందజేశారు. దళిత భూములను, శ్మశాన భూములను ఆక్రమణలు చేసిన సంగతి టిడిపి నేతలు మరిచి తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. టీడీపీ నేతలు ఐవివి రాజు, బొద్దుల నర్సింగ్‌రావుల మాటలు దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉన్నాయన్నారు. బొద్దుల కుటుంబం అనేక ఆక్రమణలు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి గురించి మాట్లాడే నైతిక హక్కు టీడీపీ నేతలకు లేదని అన్నారు. ఈ నిరసన ధర్నాలో ఆయా గ్రామాల వైసీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కుక్కల స్కాంపై విచారణ జరిపించండి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న కుక్కల స్కాంపై విచారణ జరపాలని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు లోగిశ రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం గో సంరక్షణ కార్యాలయంలో మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్‌లో కుక్కలకు ఆపరేషన్లు చేస్తామనే పేరుతో ఏనిమల్ బర్త్ కంట్రోల్ యాక్ట్ 2001నిబంధనలు ప్రకారం కాకుండా కుక్కలను కర్రలతో, రాడ్లుతో, తాళ్ళతో హింసాత్మకంగా చంపుతూ కొన్ని కుక్కలను ఆపరేషన్లు పేరుతో కడుపు కోసేసి సరిగా కుట్లు వేయకుండా ఒక్కరోజు మాత్రమే ఉంచడం అన్యాయమన్నారు. దీనివలన కుక్కలు అనేక ఇబ్బందులకు గురవుతున్నాయని, ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నప్పటికీ దీనికి జిల్లా చైర్మన్ కలెక్టర్ అనుమతి గాని, ఆపరేషన్లు చేసే నిపుణులైన డాక్టర్లను పంపే పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్‌కు తెలియ పరచకుండా, కమిటీ వేయకుండా ఎన్ని కుక్కలు ఉన్నాయో లెక్కలు లేకుండా ఆపరేషన్లు చేస్తున్నారని అన్నారు. కుక్కలను హింసిస్తూ చంపు తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు నాయుడు, హెల్త్ ఆఫీసర్ సత్యనారాయణపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఆర్ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు పాండ్రంకి మురళీ, రావాడ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం ట్రాన్స్‌పోర్టు బిల్లు బకాయిలు చెల్లించండి

విశాలాంధ్ర - బెలగాం : ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు ధాన్యాన్ని ట్రాన్స్‌పోర్ట్ చేసే వాహనాలకు ట్రాన్స్‌పోర్ట్ బిల్లు బకాయిలు ఇవ్వాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్‌ను జనసేన పార్టీ నాయకులు గొర్లి చంటి, వంగల దాలినాయుడు, ధాన్యం ట్రాన్స్‌పోర్ట్ చేసిన లారీలు, వ్యాన్‌ల యజమానులు రాయపురెడ్డి మధు, కుమిలి రాంబాబు, కొర్లాపు నర్సింగరావు, తెర్లి సంతు, బడే చిన్నంనాయుడు, పాత కృష్ణమూర్తి నాయుడు తదితరులు కలిసి ధాన్యం ట్రాన్స్ పోర్ట్ బకాయి బిల్లుల విషయమై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకదుర్గ మినీ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ తరపున పార్వతీపురం పిఎసిఎస్‌తో ఒప్పందం కుదుర్చుకొని డిసెంబర్ నుండి జనవరి నెల వరకు జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి, ఆయా మిల్లులకు లారీలు, మినీ వ్యాన్లతో ధాన్యాన్ని తరలించడం జరిగిందన్నారు. దానికి సంబంధించిన బాడుగ సుమారు రూ.2.50 లక్షలు ఇంతవరకు చెల్లించలేదని, చేతి డబ్బులు పెట్టుకొని డీజిల్ వేసుకొని ధాన్యాన్ని ట్రాన్స్‌పోర్ట్ చేయడం జరిగిందని, నెలలు తరబడి బిల్లులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని జాయింట్ కలెక్టర్ వద్ద వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే తమ ట్రాన్స్‌పోర్ట్ బిల్లు బకాయిలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ బిల్లులు చెల్లింపు వారం వారం జరుగుతుందని, ఇప్పటికే బిల్లులు దాదాపు చెల్లించడం జరిగిందని కనకదుర్గ మినీ ట్రాన్స్ పోర్ట్‌కు సంబంధించిన ట్రాన్స్ పోర్ట్ వ్యవహారం తమ దృష్టిలో లేదని, తక్షణమే చెల్లింపు చర్యలు చేపడతా మన్నారు. ఈ సందర్భంగా వారు జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

# శాసన సభలో అంబేద్కర్ గూర్చి మాట్లాడే అవకాశం గొప్ప అదృష్టం

విశాలాంధ్ర - పార్వతీపురం: శాసన సభలో సభ్యులందరి సమక్షంలో రాజ్యాంగ నిర్మాత, మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గూర్చి తనకు మాట్లాడే అవకాశం లభించడం ఒక దళిత ఎమ్మెల్యేగా ఎంతో గర్వకారణంగా ఉందని పార్వతిపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు. గురువారం శాసనసభ బడ్జెట్ సమావేశంలో ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గూర్చి మాట్లడుతూ ఆయన విగ్రహం అంటే దేశ దళిత ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా నిలుస్తుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శృతివనం కట్టిస్తామని చెప్పి మోసం చేసింది గత టీడీపీ ప్రభుత్వమైతే, ఇచ్చిన మాట ప్రకారం శృతివనం వైసీపీ ప్రభుత్వం కట్టిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు కనీవినీ ఎరుగని ఏ ప్రభుత్వము చేయని విధంగా దళితులకు అధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకు తీసుకువెళుతున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమన్నారు. ప్రపంచ దేశాలలో యావత్ భారత దేశ ఖ్యాతిని పెంపొందించిన మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.

# ఎమ్మెల్సీగా అనురాధ గెలుపు పట్ల హర్షం

విశాలాంధ్ర, పార్వతీపురం: గురువారం జరిగిన ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా టీడీపి తరుపున పోటీ చేసిన పంచుమర్తి అనురాధ ఎన్నిక పట్ల పార్వతీపురం నియోజకవర్గం నేతలు హర్షం వ్యక్తంచేశారు. గురువారం సాయంత్రం ఫలితాలు ప్రకటన తరువాత పార్టీ కార్యాలయంలో స్వీట్లు పంచిపెట్టారు. టీడీపి ప్రభంజనం తిరుగులేనిదని దీంతో స్పష్టం అయిందని రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి, మాజీఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, టీడీపి నియోజకవర్గ ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు అన్నారు. రాష్ట్రంలోని ఇటీవల ఎన్నికలలో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీల గెలుపు, ఇప్పుడు కొత్తగా ఎమ్మెల్యే కోటాలో గెలిచిన ఎమ్మెల్సీతో రాష్ట్రంలో టీడీపీ పవనాలు వీస్తున్నాయని స్పష్టంగా రుజువైందన్నారు. రానున్న సాధారణ ఎన్నికలలో టీడీపీ విజయం ఖాయమని వారు స్పష్టంచేశారు. కార్యక్రమంలో మూడు మండల టీడీపీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవి కుమార్, దొగ్గ మోహన్, కొల్లి తిరుపతిరావు, పెంకి వేణుగోపాల నాయుడు, గర్భాపు ఉదయ భాను, వాడాడ రాము, గొట్టాపు వెంకట నాయుడు, ఐటీడీపీ నాయకులు బార్నాల సీతారాం, నారాయణరావు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పాఠాలు నేర్పిన ప్రత్యేక అధికారి

విశాలాంధ్ర - జామి: ఆయనో జిల్లా అధికారి.. అలాగే ఒక మండలానికి ప్రత్యేక అధికారి ..నిమిషం ఖాళీ ఉండదు. కానీ తన పరిశీలనలో భాగంగా ఓ గ్రామానికి వచ్చిన ఆయన ఓ పాఠశాలను తనిఖీ చేసి వెళ్ళిపోకుండా తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు చెప్పారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు ఎంత కష్టపడాలో వారికి వివరించారు ఆయనే సెట్విజ్ సీఈవో ,మండల ప్రత్యేక అధికారి రాం గోపాల్.... గురువారం మండలంలోని అట్టాడ గ్రామంలో ఆయన వివిధ శాఖల కార్యాలయాలను, పాఠశాలలను తనిఖీ చేశారు. ముందుగా వెల్నెస్ సెంటర్ను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీ లించారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక ప్రత్యేక అధికారి ఇలా గ్రామంలో పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించడం ఇదే మొదటిసారి అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రత్యేక అధికారితో పాటు ఎంపీడీవో ఎం. సతీష్, వైద్యాధికారిణి భాగ్యరేఖ, గ్రామ సర్పంచ్ పోతల అమ్మన్న దొర, కనకా రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పట్టణంలోని కంటోన్మెంట్ వెంకటేశ్వర రోయల్ అపార్ట్మెంట్ సమీపంలో గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శోభ కృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలు జరిగాయి. ప్రముఖ వైద్య నిపుణుడు సుబ్రహ్మణ్యం హరికిషన్‌ను సత్కరించి ఆయనకు పురస్కారాన్ని అందజేశారు. సంఘం అధ్యక్షుడు కందాళ సాయిబాబా మాట్లాడుతూ తెలుగు భాష, హిందూ సాంప్రదాయ పరిరక్షణ కోసం ప్రతి ఏటా తమ సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. పంచాంగ శ్రవణం అనంతరం తెలుగు వ్యాసరచన, వక్తృత్వం తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గంటి గిరిజ, కోశాధికారి విజయరామకృష్ణ, శ్రీనివాస్, అగ్రాద్రి రామకృష్ణ, శంకర్, నిష్టల దుర్గ, ఆచంట మణి, మండా నాగమణి పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, శుఖదేవ్‌ల ఆశయ సాధనకు కృషి చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ఉద్యమించారని, నేడు అమెరికన్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడుతామని, అలాగే మతోన్మాదం, ప్రపంచీకరణ విధానాలకి వ్యతిరేకంగా దేశానికి, రాజ్యాంగానికి, ప్రజలకు ప్రమాదంగా మారిన మోడి విధానాలను త్రిప్పి కొడతామని ప్రతిజ్ఞ చేశారు. గురువారం స్థానిక ఎల్ బి జి భవన్‌లో జరిగిన సభలో రెడ్డి శంకరరావు మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలు రక్షణకు, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పోరాడాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జగన్ మోహన్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కమిటీ సభ్యులు పి.రమణమ్మ, రామ్మోహన్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు బి. రమణ, వెంకటేష్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వావిలపాడులో నూకాలమ్మ జాతర

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని వావిలపాడు గ్రామదేవత నూకాలమ్మ జాతరతో పాటు ఉగాది సంబరాలు కూడా వేడుకగా జరిపారు. మంగళవారం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అలాగే బుధవారం ఉదయం నుంచి పంచాంగ శ్రవణం జరిపి జిల్లా స్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన నిర్వహించి విజేతలకు మొదటి బహుమతిగా పావు తులం బంగారంతో పాటు నగదు బహుమతులను అందజేశారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో అరసబలగ గ్రామ పంచాయతీలో అకాల వర్షాలు పడటం వలన ప్రజలకు విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ సాయిరాం అన్నారు. ఈ మేరకు గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ జల్లించినట్టు తెలిపారు.

## ఎంపీపీ పాఠశాలను ఎంఈఓ తనిఖీ

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో తెర్లాం ఎంపిపి స్కూల్‌ను గురువారం ఎంఈఓ జె.త్రినాథ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసెంబ్లీని, విద్యార్థుల అకడమిక్ లెవెల్స్‌ను పరిశీలించారు. మరుగుదొడ్లను, వర్క్ బుక్స్‌ను, హోం వర్క్ బుక్స్‌ను తనిఖీ చేశారు.

## రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ ఆందోళన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: యువ నాయకులు రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం తప్పుడు పరువు నష్టం కేసు బనాయించి వేసుకునేందుకు సూరత్ జిల్లా కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం విడ్డూరంగా ఉందని జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ దుయ్యబట్టారు. మోడీని విమర్శిం చినందుకు జైలుకు వెళ్లాలంటే మళ్ళీ మళ్ళీ విమర్శిస్తామని, దేశంలో ఉన్న లక్షల మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. రాహుల్ గాంధీ రెండు సంవత్సరాలు జైలు శిక్షను నిరసిస్తూ విజయనగరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య ఈ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ ఏఆర్ రెహమాన్, డిసిసి జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, సురేష్, రెడ్డి, రాజు పాల్గొన్నారు.

## 104, 108 వాహనాల్లో 2జీ సేవలు

విశాలాంధ్ర - బెలగాం: 108, 104 వాహనాలలో ప్రస్తుతం 2జీ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ సేవలు ప్రజలకు మరింత వేగవతం చేయడానికి 5జీ సేవలకు అప్ గ్రేడ్ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాల మేనేజర్ ఎస్. మన్మథనాయుడు పర్యవేక్షణలో గురువారం 5జీ సేవలను పార్వతీపురం మన్యం జిల్లాలో గల 108, 104 వాహనాలన్నింటికి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ విధానం వలన 108, 104 వాహనాలు ఎక్కడ ఉన్నాయో, ఎంత వేగంతో వెళ్తున్నాయనేది తెలుస్తుంది. భవిష్యత్ లో 108 వాహనం కోసం ఫోన్ చేసిన వారి మొబైల్ నెంబరుకు ఈ లింక్‌ను పంపించడం జరుగుతుంది. దీనివలన వారు ఆ వాహనం ఎంత సమయంలో వస్తోంది, ఎక్కడ వుందనే విషయం నేరుగా తెలుసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ టెక్నీషియన్ వెంకటేష్, ఓఈ ప్రశాంత్, గిరిబాబు, దుర్గాప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జై.భీమ్ యూత్ సభ్యులు

విశాలాంధ్ర - వేపాడ: మండల కేంద్రం వేపాడ గ్రామానికి చెందిన జై భీమ్ యూత్ సభ్యులు కష్టంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సాయం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వేపాడ గ్రామంలో వలంటీర్‌గా పనిచేస్తున్న రెడ్డి విజయ్ గత కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురై బాధపడుతున్న విషయం తెలుసుకున్న జై భీమ్ యూత్ సభ్యులు విజయ్ గుండె ఆపరేషన్‌కు సంబంధించి రూ.10 వేల 500లు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ అధ్యక్షులు డి.నరేంద్ర, దేబార్కి కిరణ్, మెలిపాక శ్రీను, డి.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూజీవీలో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జేఎన్‌టీయూజీవీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. ముందుగా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.వెంకటసుబ్బయ్య మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మీ హాజరై మాట్లాడారు. ఎక్కడ మహిళలు గౌరవించబడతారో, ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అన్నారు. స్త్రీకి ఓర్పు, సహనం, ధైర్యం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో రిజిస్టర్ డాక్టర్ జి స్వామినాయుడు, ప్రిన్సిపల్ కే శ్రీ కుమార్, డాక్టర్ డి రాజ్యలక్ష్మి, డాక్టర్ జి జయ సుమ, డాక్టర్ బి నలిని, పి అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిజంను కాపాడండి...



విశాలాంధ్ర - కురుపాం: ఐజెయు పిలుపు మేరకు స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం తహశీల్దార్ ఆర్ .రమేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిజం పై పెరిగి పోయిన దాడులు నుంచి కాపాడేల ప్రభుత్వం చట్టాలు రూపకల్పన చేయాలని ,జర్నలిస్ట్ లపై దాడులకు పాల్పడిన వారిపై శిక్ష కఠినంగా వేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలిక సమస్య గా మిగిలిన జర్నలిస్టుల ఇళ్ళు స్థలాలు మంజూరుచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డిల్లేశ్వర్ ,ప్రదీప్ ,శేషు ,ఉమా ,గోపి ,సంతోష్ ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.